31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 31 జనవరి 2026 | పేజీలు : 8

## సమ్మక్క - సారలమ్మలను దర్శించుకున్న జీవన్ రెడ్డి



చురకలు విలేకరి, ఎండపల్లి, జనవరి 30 : ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలోని శ్రీ సమ్మక్క -సారలమ్మ దేవతలను మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధి కోసం దేవతలను ప్రార్థించారు. అనంతరం ఆయన గ్రామస్తులతో మాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల విశ్వాసాలు, సంప్రదాయాలను పరిరక్షించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలంధర్ రెడ్డి, వెల్లటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండటి గోపిక, సర్పంచ్ సంగ రమేష్ యాదవ్, ప్రముఖ వైద్యుడు డా. గురువా రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ శైలంధర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం, కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**-నోడల్, స్పెషల్ ఆఫీసర్లు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలి.**
**-సాధారణ పరిశీలకులు ఖర్లాడే కాళీచరణ్ సుదామా రావు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 30 :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నోడల్ అధికారులకు, ప్రత్యేక అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జనరల్ అబ్జర్వర్ ఖర్ద్డాడే కాళీచరణ్ సుదామా రావు ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ డి. శ్రీనివాస్ లతో పాల్గొని రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై జిల్లా నోడల్ అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు నోడల్ అధికారుల, స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్ లు మరియు ఇతర ఎన్నికలకు కేటాయించిన అధికారులందరు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో కలిసి పని చేసి మన జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛాయుత, పారదర్శకంగా జరిగే విధంగా అందరు కలిసి పనిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలంటే నోడల్ అధికారుల, స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర ఎన్నికలకు కేటాయించిన అధికారులందరు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు చాలా ముఖ్యమైన అంశమని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులు అనుమతులను తీసుకోవా లంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిశీలన, పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాల వంటివి అన్నికూడా సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి అధికారులతో సమన్వయం చేసుకొని అన్ని పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, జిల్లా నోడల్ అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

### సహకార బ్యాంకింగ్ రంగంలో
## స్థిరమైన వృద్ధి సాధిస్తున్నాం






**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 30 :** సహకార బ్యాంకింగ్ రంగంలో స్థిరమైన వృద్ధి సాధిస్తున్నామని గాయత్రి బ్యాంకు సీఈవో వనమాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రూ.4,000 కోట్ల వ్యాపార మైలురాయిని గాయత్రీ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ దాటిందని, రూ.4,000 కోట్ల వ్యాపార పరిమాణాన్ని దాటడం ద్వారా ఒక కీలక మైలురాయిని చేరుకుందన్నారు. సహకార బ్యాంకింగ్ రంగంలో బ్యాంక్ యొక్క స్థిరమైన వృద్ధిని, బలపడుతున్న స్థానాన్ని ఈ విజయం ప్రతిబింబిస్తోందన్నారు. ప్రస్తుతం తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 81 శాఖలను నిర్వహిస్తున్న గాయత్రి బ్యాంక్, విస్తృతమైన ఖాతాదారులకు సేవలు అందిస్తోందని, సహకార బ్యాంకింగ్ సేవల ద్వారా ఆర్థిక సమ్మిళితాన్ని ముందుకు తీసుకెళ్లడంలో బ్యాంక్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బ్యాంక్ మొత్తం వ్యాపారం రూ. 4,003.26 కోట్లకు చేరిందని తెలిపారు. ఇందులో రూ.2,254,72 కోట్ల డిపాజిట్లు, రూ. 1,748.54 కోట్ల -2లో

## ధర్మపురిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**-కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి**
**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
**-మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు**



**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 30 :** ధర్మపురిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని, కాంగ్రెస్ అభ్య ర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా మంత్రి అడ్లూరి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ గత రెండు సంవత్సరా లుగా ధర్మపురి పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. ధర్మపురి పట్టణం మరింత అభివృద్ధి చెందాలంటే మున్సిపాలిటిపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాల న్నారు. 15వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. ధర్మపురి పట్టణంలో ఏర్పాటు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాలను మంత్రి పరిశీలించారు.

**మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు..**

ధర్మపురి పట్టణానికి చెందిన ఒడ్డెర యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఓల్లెపు శంకర్ రాజు ,-2లో

## మేడారం గద్దెపై ఆసీనురాలైన వనదేవత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (ములుగు) జనవరి 30 :** ఆదివాసీ గుండెల్లో భక్తి జ్వాలగా వెలిగే వనదేవత సమ్మక్క తల్లి తనను నమ్ముకున్న భక్తులను సల్లంగ చూసేందుకు చిలుకలగుట్ట నుంచి కదిలివచ్చింది. కష్టాల చీకట్లను తరిమికొట్టి, వరాల వెన్నెలను చల్లేందుకు చల్లని పున్నమి కాంతుల నడుమ మేడారం గద్దెపై ఆసీనురాలైంది. ఈ అపూర్వ ఘట్టాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన భక్తజనులు ఆనందపారవశ్యంతో 'జై సమ్మక్క.. జైజై సమ్మక్క' అంటూ జయజయధ్వానాలతో మేడారాన్ని మారుమ్రోగించారు. మహాజాతర రెండోరోజైన గురువారం రాత్రి ఈ కీలక ఘట్టం పూర్తవడంతో మేడారం జాతర పతాక స్థాయికి చేరుకుంది. డోలుసన్నాయి వాయిద్యాల నడుమ, శివసత్తుల పూనకాల మధ్య సరిగ్గా రాత్రి 9:47 గంటలకు సమ్మక్క తల్లి గద్దెపైకి చేరుకోవడం జాతరలో అత్యంత ఉత్కంఠభరిత ఘట్టంగా నిలిచింది. ఇప్పటికే బుధవారమే సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెలపై కొలువుదీరగాడ సమ్మక్క రాకతో నలుగురు దేవతలు ప్రభుత్వం ఆధునికీకరించిన గద్దెలపై ఆసీనులై జాతర పరిపూర్ణతను సంతరించుకుంది.సమ్మక్కను గద్దెపైకి చేర్చే పవిత్ర కార్యంలో గిరిజన పూజారులు తెల్లవారుజాము నుంచే నిమగ్నమయ్యారు. తెలతెలవారుతుండగానే మేడారంలోని సమ్మక్క గుడికి చేరుకుని ఆలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. పేడతో చక్కగా అలికి, తోరణాలు కట్టి, ముగ్గులు వేసి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. అనంతరం అడవికి వెళ్లి సంప్రదాయ ప్రకారం -2లో

## గౌరవ డాక్టర్ అవార్డు సెలక్షన్ కోఆర్డినేటర్‌గా కొంపెల్లి సాగర్ నియమాకం



**కరీంనగర్ ,జనవరి 30 :** కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన కొంపల్లి సాగర్ ను లూజియాన యూనివర్సిటీ(అమెరికా) గౌరవ డాక్టరేట్ మరియు జనరల్ అవార్డు సెలక్షన్ కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ గా నియమిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ కాయితి శంకర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సమాజంలో ఉత్తమ సేవ చేసిన వారికి గౌరవ డాక్టరేట్ మరియు జనరల్ ఇంటర్నేషనల్ అవార్డు ఎంపికకు సంవత్సరం పాటు కోఆర్డినేటర్ సాగర్ కొనసాగుతారని తెలిపారు.

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన వ్యయ పరిశీలకులు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జనవరి 30 :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మెట్పల్లి పట్టణంలోని నామినేషన్ కేంద్రాన్ని శుక్రవారం పుర ఎన్నికల వ్యయ పరిశీలకులు డి.శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల సరళిని ఆయన పరిశీలించి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. మోహన్, సీఐ అనిల్ కుమార్, మున్సిపల్ మేనేజర్ వెంకటలక్ష్మి, టిపివో రాజేంద్రప్రసాద్, ఆర్వో మీర్జా అజ్మతుల్లా బేగ్, సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, జెఏవో రమేష్, టిఎంసి సోమిడి శివ, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతరను సందర్శించిన కాంగ్రెస్ నేత ప్రణవ్



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జనవరి 30 :** హుజురాబాద్ నియోజక వర్గం లోని హుజురాబాద్ జమ్మికుంట జూపాక పరిసర గ్రామాల్లో సమ్మక్క సారలమ్మ జాతరను కాంగ్రెస్ పార్టీ స్థానిక నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయా గ్రామాల్లో ప్రణవ్ కు జాతర కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు. సమ్మక్క, సారలమ్మ జాతరపై గ్రామీణులకు ఎంతో విశ్వాసం అని అన్నారు. అన్ని జాతరల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

### సహకార బ్యాంకింగ్ రంగంలో
## స్థిరమైన వృద్ధి సాధిస్తున్నాం

**మొదటి పేజీ తరువాయి...**రుణాలు (అడ్వాన్సులు) ఉన్నాయని వివరించారు. బ్యాంక్ ఉద్యోగుల సమిష్టి కృషి, వాటాదారుల నిరంతర సహకారం వల్లే ఈ మైలురాయిని సాధించామని ఆయన పేర్కొన్నారు. బలమైన ఆర్థిక పనితీరుతో ఉత్సాహంగా ఉన్న బ్యాంక్, తన కార్యకలాపాలను ప్రస్తుత తెలుగు రాష్ట్రాలకు మించి విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించిందని, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు తమ సేవలను విస్తరించేందుకు అనుమతి కోరుతూ సెంట్రల్ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్కు దరఖాస్తు చేసుకున్నామని, ఈ దరఖాస్తుపై సిఆర్సిఎస్ కొన్ని వివరణలు కోరగా, బ్యాంక్ ప్రస్తుతం ఆ ప్రశ్నలకు సమగ్ర సమాధానాలను సమర్పించే ప్రక్రియలో ఉందని, బ్యాంక్ ప్రతిపాదిత అంతరాష్ట్ర విస్తరణకు మార్గం సుగమం చేయనుందన్నారు.

# రక్తదాత, ప్రజాసేవకుడు శ్రీకాంత్





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (30) :** వృత్తి ప్రభుత్వం ఉద్యోగం,ప్రవృత్తి ప్రజాసేవ చేస్తు ప్రజలకు సేవలందిస్తున్న గుడురు శ్రీకాంత్ కు సర్వత్రా ప్రశంసలు వెల్లివిరిసున్నాయి. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్ గ్రామనికీ చెందిన గుడురు గణేష్ - కళవతి లకు నలుగురు కుమారులు మధ్యతరగతి కుంటుబం లో ఉన్న గణేష్ మెదటీ కుమారుడు గుడురు వెంకటరమణ ,రెండవ కుమారుడు గుడురు శ్రీధర్,ముడవ కుమారుడు గుడురు శ్రీకాంత్,నాలుగవ కుమారుడు గుడురుశ్రీనివాస్ లు ఉన్నారు.గణేష్ గ్రామంలో ఆర్ యం పి గా ,కళవతి బిడికార్మకురాలు గా కుమారులను దృడ సంకల్పం తో పిజి వరకు చదివించారు. ప్రస్తుతం ఆదిత్య బిర్లా జనరల్ మేనేజర్ గా వెంకటరమణ, శ్రీధర్ - అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్సారెస్పీ లో శ్రీధర్ , శ్రీకాంత్ వేములకుర్తి పంచాయితీ కార్యదర్శి గా ,శ్రీనివాస్ మల్లపుర్ పంచాయితీ కార్యదర్శి లు గా ఉధ్యోగాలలో స్దిరపడ్డారు. ముందునుండే నాన్న గణేష్ చేస్తున్న ప్రజాసేవకు అకర్షితులైన కుమారులు ప్రజాసేవలలో ముందున్నారు. వేములకుర్తి పంచాయతీ కార్యదర్శి గా 2019 లో ఉధ్యోగం సాదిచగా శ్రీకాంత్ వృత్తిని దైవం గా భావిచటం తో పాటు సమయం దోరినప్పుడల్ల ప్రజాసేవలో నిమజ్ఞం అయి సేవకార్యక్రమాలు, రక్తదానం ,ప్లెట్ లెట్స్ దానం,పలు ప్రమాదలలో గాయపడ్డ వారికి తాను ఆర్దిక సహయం చేయటమే కాకుండా తమ స్నేహితులనుండి సహయం చేయించటం చేసేవారు. గ్రామపంచాయతి సిబ్బంది కి,కరోనా సమయంలో ,పలు స్వచ్ఛంద సంస్థ ల ద్వారా సేవలను గ్రామలలో చేయటం శ్రీకాంత్ కు ఎంతో ఇష్టం తాజాగా కోరుట్ల పట్టణంలోని విజయ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మల్లాపూర్ మండలం సిరిపుర్ గ్రామానికి చెందిన రేగుల లక్ష్మీ మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం అని రోగి కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాత శ్రీకాంత్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి ఓ పాజిటివ్ రక్తం ఇవ్వడం జరిగింది.ప్రభుత్వ విధులలో విధులు నిర్వహిస్తూ తనకున్న సమయంలో సామాజిక సేవ చేస్తూ ఉంటాడు. తన రక్తం ఓ పాజిటివ్ కాబట్టి ఎక్కడైన, ఎప్పుడైనా ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉందని సమాచారం తెలపగానే వెంటనే వెళ్లి రక్తం, ప్లేట్లెట్స్ ఇవ్వడం జరుగుతుంది. ఇప్పటికి శ్రీకాంత్ హైదరాబాద్,కరీంనగర్, నిజామాబాద్, జగిత్యాల, మెట్ పల్లి పట్టణాల బ్లడ్ బ్యాంక్ లో అత్యవసర సమయంలో ఇప్పటికే 49 సార్లు రక్తదానం,12 ప్లెట్ లైట్స్ ఇవ్వడం జరిగింది.అత్యవసర సమయంలో రక్తదానం చేసిన శ్రీకాంత్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది,యువజన సంఘాల సభ్యులు ,స్నేహితులు అభినందించి పలుమార్లు సత్కరించారు.

**రక్తదానం చేయటం, ప్రజాసేవ చేయటం ఇష్టం**

**గుడురు శ్రీకాంత్ (గోదుర్) పంచాయతీ కార్యదర్శి - వేములకుర్తి**

అపదలో ఉన్న వారికి సహయం చేయటం చిన్ననాటి నుంచి నాన్న నుండి నెర్చుకున్నాను. ప్రజలకు సేవలు చేయలని ఎప్పుడు ఉంటుంది. ఇప్పటికే 49 సార్లు రక్తదానం,12 సార్లు ప్లెట్ లైట్స్ ఇవ్వటం జరిగింది. అందరు రక్తదానం చెయ్యలి మరోకరికీ పాణదాతలు గా నిలవాలి.తమకున్న దాంట్లో అపదలో ఉన్న వారికి అర్దిక సహయం చేసి తోటివారి ఎదుగుదలకు సహకారాన్ని అందించాలి.

## ధర్మపురిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

మొదట్ పేజీ తరువాయి... ఒడ్డెర యువజన సంఘం ధర్మపురి మండల అధ్యక్షుడు తాపల్ల శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శంకర్ రాజుతో పాటు యువనాయకులు సంపంగి రవి, ఉప్పుల శివ, దండ్ల రాజేశ్, సంపంగిశేఖర్, సంపంగి సంజీవ్, రాజేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో ధర్మపురి మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులతో పాటు నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రిపేర్ కు వచ్చిన జిపి ట్రాక్టర్.

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 30.**గ్రామంలోని చెత్తను ప్రతిరోజు తొలగించి ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డుకు తరలించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వ అనుమతితో జిపి లు కొనుగోలు చేసిన ట్రాక్టర్ రిపేరు కు రావడంతో నిధులు లేవని రిపేర్ చేయించక పోగా చెత్తతోనే, ఆరుబయట వదిలేయడంతో వానకు తడిసి, ఎండకు ఎండి ట్రాక్టర్ తుప్పుపట్టే పరిస్థితికి చేరుకున్న సంఘటన పట్ల పలువిమర్శలువెల్లువెత్తుతున్నాయి.

## బిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరికలు



**ఆర్మూర్, జనవరి 30 ( నినాదం) :** బాల్కొండ నియోజకవర్గం భీమ్గల్ పట్టణంలో గల బిజెపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం రోజున బిజెపి బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు బీజేపీ పార్టీలో చేరారు. భీంగల్ పట్టణ కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి సతీమణి కొండ గోదావరి, వారి కుటుంబ సభ్యులు కొండ రాము గౌడ్, నర్సా గౌడ్ లతోపాటు, పలువురు టిఆర్ఎస్ పార్టీ నాయకులు బిజెపి పార్టీలో చేరారు. బీజేపీ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతించి వారికి బాల్కొండ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీంగల్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ పూస రాజు, భీంగల్ పట్టణ బిజెపి నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, పలువురు, పాల్గొన్నారు.

# మేడారం గద్దెపై ఆసీనురాలైన వనదేవత

**మొదటి పేజీ తరువాయి...**వనాన్ని తీసుకొచ్చారు.ఉదయం 9 గంటల సమయంలో డప్పుచప్పుళ్ల మధ్య వనాన్ని ఊరేగింపుగా తీసుకొస్తుండగా, సమ్మక్క గుడి సమీపంలోని బొడ్రాయి వద్ద మహిళలు నీళ్ల బిందెలతో ఎదురొచ్చి పూజారుల కాళ్లు కడిగి మంగళహారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొని భక్తులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం పూజారి సిద్దబోయిన మునేందర్ ఇంట్లో సమ్మక్కకు అర్పించేందుకు ఆడేరాలను (పసిడి కుండలు) సిద్ధం చేశారు. డోలు వాయిద్యాల మధ్య వాటిని గుడికి తరలించి, తల్లికి సంబంధించిన మిగతా పూజా సామగ్రిని శుద్ధి చేశారు. అనంతరం సంప్రదాయానుసారం మేకలు, కోళ్లను బలిచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటలకు ప్రధాన పూజారి కొక్కెర కృష్ణయ్యతో పాటు మాల్యాల సత్యం, సిద్దబోయిన మునీందర్, సిద్దబోయిన బొక్కన్న, కొమ్ము స్వామి, కొమ్ము జనార్దన్ తదితర ఆరుగురు పూజారులు సమ్మక్క ఆవాసమైన చిలుకలగుట్టకు బయలుదేరారు. అక్కడి నుంచి వనదేవతను ఆహ్వానించి గద్దెపైకి చేర్చే కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగింది. సమ్మక్క గద్దెపై ఆసీనురాలైన క్షణంతో మేడారం మహాజాతర ఆధ్యాత్మిక ఉద్ధృతికి చేరుకుంది. కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ ఘట్టంఁడ ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది.

# జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జనవరి (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్,తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్,వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండి,కోమటికోండా పుర్, వర్షకోండ,డబ్బ,అమ్మకపెట్, ఎర్రాపుర్, ఇబ్రహింపట్నం,కేశాపుర్, కోజన్ కోత్తుర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం కుష్టు వ్యాధి నిర్మూలన కోసం వైద్య సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు ప్రజలు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య



సిబ్బంది మాట్లాడుతూ కుష్టి వ్యాధి లెప్రే బ్యాసిలష్ బ్యాక్టీరియా వలన వస్తుందని ఈ యొక్క వ్యాధి లక్షణాలు స్పర్శ లేని మచ్చలు చర్మం పైన ఎర్రని, గోధుమ రంగు ముద్దు బారిన మచ్చలు ఉంటే కుష్టి వ్యాధిగా గుర్తించి వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని వారన్నారు.కుష్టి వ్యాధి ఒక సామాన్యమైన వ్యాధి కుష్టి వ్యాధి వంశపారపర్యం కాదని ఎవరికైనా రావచ్చు ఈ వ్యాధి అంటే ఏమాత్రం భయపడాల్సిన అవసరం లేదన్నారు. కుష్టి వ్యాధిని తొలి దశలో గుర్తించి మందులు వాడితే పూర్తిగా నయం అవుతుందని సుచించారు.ఈ కార్యక్రమంలో అయాగ్రామల సర్పంచ్ లు,ఉపసర్పంచ్ లు,ఆరోగ్య సిబ్బంది, వార్డుల సభ్యులు, ఆశకార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులు విద్యుత్ బాకాయిలు చెల్లించాలి

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (30) :** విద్యుత్ వినియోగదారు లు తాము వినియెగించుకున్న విద్యుత్ కు సంబదిత బాకాయిలు సకాలంలో సంస్థకు చెల్లించి సహకరించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల విద్యుత్ శాఖ ఇంజనీర్ సతిష్ అన్నారు.మండలంలోని వేములకుర్తి గ్రామంలో విద్యుత్ శాఖ అధ్వర్యంలో జిల్లా అదికారి సుదర్శనం,డివిజన్ విద్యుత్ శాఖ అధికారి మధుసుధన్, మల్లపుర్ సబ్ డివిజన్ అదికారి అమర్ నాథ్ అదేశాల మేరకు గ్రామంలో



స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ వినియోగదారులను ఇంటింటికి వెళ్ళి కలిసి కలిశారు.ఎఇ మాట్లాడుతూ వినియోగదారుల కోసం విద్యుత్ శాఖ నాణ్యమైన విద్యుత్‌ను అందచేస్తుదని, సంస్థకు వాడుకున్న విద్యుత్ బకాయిలు ఓవర్ డియు కాకుండా వెంటనే చెల్లించాలన్నారు.బకాయిల వసూళ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ పై ఒత్తిడి పెంచుతున్నందున వినియోగ దారులు సహకరించాల్సిందిగా ఎఈ వినియోగదారులను కోరారు. ఈకార్యక్రమంలో కమర్శియల్ ఎఇ శివ,లైన్ ఇన్స్పెక్టర్ ప్రాక్లిన్, లైన్ మెన్ కోలిపాక రాజు,ఎఎల్ ఎం ఎస్కిల మహేష్,సిబ్బంది గాంధరి శ్రీకాంత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత వచ్చేలా చూడాలి

**-పాఠశాల సముదాయ సమావేశాలలో ఇబ్రహింపట్నం ఎంఇఓ బండారి మధు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (30) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శు క్రవారం ఆంగ్ల ఉపాధ్యాయులకు , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోధూర్ లో హింది ఉపాధ్యాయులకు పాఠశాల సముదాయ సమావేశాలు నిర్వహిం చారు.ఈసందర్భంగా మండల విద్యాధి కారి బండారి మధు మాట్లాడుతూ ఈ పాఠశాల సముదాయంలను సద్వినియోగం చేసుకొని ఇక్కడ చర్చించి నటువంటి వినూత్నమైన పద్ధతులను మీ మీ పాఠశాలలో ఇంప్లిమెంట్ చేయగలరని,అదేవిధంగా ఎల్ఐపికి సంబంధించిన మిడ్లైన్ టెస్ట్ ఆధారంగా విద్యార్థులందరూ ఎండ్ లైన్ టెస్ట్ వరకు పురోగతి సాధించే విధంగా చూడగ



లరని,పదవ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత వచ్చే విధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు.ఇందులో రిసోర్స్ పర్సన్స్,సిఆర్‌పిలు రవీందర్, శివరాం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలి

**-జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 30 :** ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రినిరెడ్డి అన్నారు.మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల దాఖలుకు శుక్ర వారం చివరి రోజు కావడంతో, జగిత్యాల,కోరుట్ల,మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి క్షేత్రస్థాయిలో సందర్శించి



భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి భద్రతాపరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ శేషాద్రినిరెడ్డి మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా, శాంతిభద్రతల విఘాతానికి ప్రయత్నించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అదనపు ఎస్పీ వెంట డిఎస్పి రాములు, ఇన్స్పెక్టర్లు కరుణాకర్, అనిల్ కుమార్, ఎస్ఐలు ఉన్నారు.



# తిమ్మపుర్‌లో విద్యుత్ మోటార్ దొంగతనం

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని తిమ్మా పూర్ గ్రామానికి చెందిన రాజేశుని నవీన్ రైతుకు చెందిన విద్యుత్ మోటార్ ను గురువారం దొంగలు ఎత్తుకెళ్లారు.ఉదయం రైతు పొలానికి నీరు పెట్టడానికి కరెంటు మోటార్



వద్దకు వెళ్లగా అక్కడ మోటార్ కనిపించలేదు.దీంతో రైతు ఇబ్రహింపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఎ ఎస్ ఐ ఆంజనేయులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు నమో దు చేసుకుని దర్యాప్తు ను ప్రారంభించారు.

# మండల స్థాయి సీఎం కప్ పోటీలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లో నిర్వహించే సీఎం కప్ మండల స్థాయి పోటీలను ఫిబ్రవరి 3,4 తేదీలలో నిర్వహిస్తామని మండల విద్యాధికారి బండారి మధు శు క్రవారం తెలిపారు.ఇట్టి క్రీడల్లో పాల్గొను క్రీడాకారులు రిజిస్ట్రేషన్ ఫారం, వయస్సు ధ్రువీకరణ కోసం పదవ తరగతి మెమో లేదా బర్త్ సర్టిఫికెట్‌తో ఇబ్రహీంపట్నం మండలంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఫిబ్రవరి 3వ తేదీ ఉదయం 9 గంటలకు హాజరుకావలని. ఫిబ్రవరి 3వ తేదీన బాల బాలికలకు కబడ్డీ,ఖో ఖో,వాలీబాల్ పోటీలు మరియు ఫిబ్రవరి 4వ తేదీన బాల బాలికలను అథ్లెటిక్స్,చెస్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.మరిన్ని వివరములకు పిటి రాజు 9441183055,రవి 9490683248 అనిత 8919053309 సంప్రదించాలని ఎంఇఓ మదు పెర్కొన్నారు.

# సర్పంచ్ వేతనం విద్యావాలంటరీలకు అందచేస్తా


**-వర్షకోండ సర్పంచ్ పోనుకంటీ వెంకట్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం మండలంలోని వర్షకోండ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచ్ పొనకంటి వెంకట్ సమక్షంలో శుక్రవారం తల్లిదండ్రుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సర్పంచ్ తనకు వచ్చే గౌరవ వేతనాన్ని పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు విద్యా వాలంటీర్లకు ఫిబ్రవరి,మార్చి,ఏప్రిల్ మూడు నెలల వేతనాలకు చెల్లింపుకు ఇవ్వనున్నట్లు తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయభాస్కర్,ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు సర్పంచ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమం లో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చివరి రోజు 63 నామినేషన్లు

**చురకలు విలేకరి,ధర్మపురి, జనవరి 30 :** ధర్మపురి మున్సి పాలిటీ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల చివరి రోజు 63 నామినేషన్ పత్రాలు దాఖల య్యాయి.21 మంది కాంగ్రెస్ అభ్యర్థులు,21 మంది బిజెపి అభ్యర్థులు,14మంది బిఆర్ఎస్



అభ్యర్థులు,7గురు స్వతంత్ర అభ్యర్థులు నామినే షన్ పత్రాలను దాఖలు చేశారు. నామినేషన్ కేంద్రాన్ని ఎన్నికల పరిశీలకులు కాళీచరణ్ సుధామ రావు కర్తడే,జగిత్యాల డిఎస్పీ రఘుచందర్‌లు పరిశీలించారు .ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఇబ్బందులు లేకుండా మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించారు. సిఐరాం నర్సింహారెడ్డి,ఎస్ఐలు మహేశ్,ఉదయ్‌కుమార్‌లు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

**-లలితమాత ఆలయ ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప**
**-సహస్ర లింగాల దేవాలయంలో పంచామృతాభిషేకం**



**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 30 :** ప్రతి ఒక్కరు దేవాలయాలను సందర్శించి,భక్తిభావాన్ని పెంపొందించుకుంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని లలితమాత ఆలయ ఫౌండరి చైర్మన్ చెల్లం స్వరూప అన్నారు.పోలాస లలితామాత ఆలయం,జగిత్యాల పట్టణ సమీపంలోని శ్రీసూర్య ధన్వంతరి ఆలయాల్లో శుక్రవారం సుహాసినీలు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు.జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యం లో శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని, మాతలు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన,లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం గావించారు.పారాయణం అనంతరం మాతలు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమపూజ అనంతరం లక్కీడిప్ ద్వారఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మవారి శేష వస్త్రం అందించి ఆలయ పూజారి ఆశీర్వచన ములతో సత్కరించారు.జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో ఫౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో మహిళలు లలిత సహస్రనామ పారాయణం చేసి,శ్రీ చక్రాలకు కుంకుమ పూజలు చేయగా చెల్లం స్వరూప మరకత శ్రీ చక్రానికి భక్తి శ్రద్ధాలతో కుంకుమ పూజ చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు.పొలాసలోని సహస్ర లింగాల దేవాలయ 11వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు.శనివారంతో కార్యక్రమాలు ముగుస్తాయని శుక్రవారం ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకంలో పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారని ఆలయ నిర్వాహకులు నలమాస గంగాధర్ తెలిపారు.అనంతరం అర్చకులు హారతి, తీర్థప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమములో పొలాస ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చెల్లం సత్తయ్య, చెట్ల జానకి,వొడ్న శ్రీనివాస్, వద్దగట్ట రాజన్న ఉటూరి కళ్యాణి, హరిత, ఉటూరి అర్చన,వనజ, మహేందర్, అర్చకులు అజయ్,లత, శ్వేత,ఉషారాణి, రమ్య, స్మిత రాణి, భీమేశ్వరి, యశోద, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా మున్సిపాలిటిల్లో భారీగా నామినేషన్లు

**-కార్యకర్తల కోలాహలం మధ్య అభ్యర్థుల నామినేషన్ల దాఖలు**



**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 30 :** జగిత్యాల జిల్లాలోని 5 జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల, మెట్పల్లి, రాయికల్ మున్సిపాలిటిల్లో శుక్రవారం నామినేషన్ల చివరిరోజు పెద్ద సంఖ్యలో కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్. పార్టీలు, స్వతంత్రులు ఒక్కో వార్డు ఎక్కువ మంది ఆశావాహులు టిక్కెట్ కోసం తీవ్ర పోటీనెలకొనగా నాయకులు సమయమనం పాటిస్తూ కార్యకర్తలను బుజ్జగించే పనుల్లో తలమునకలై ఉన్నారు.జగిత్యాల మున్సిపల్ లో పరిస్థితి మరోలా ఉన్నది.ఎమ్మెల్యే, మాజీ మంత్రి మధ్య పచ్చగడ్డి వేస్తే బగ్గుమనేలా ఉండగ ఇక్కడ ఎవరికీ పార్టీ బీ ఫారాలు అధిష్ఠానం ఇస్తుందోనని ఆశావాహుల్యో తీవ్ర ఉత్కంట నెలకొన్నప్పటికీ పోటా పోటీగా అభ్యర్థులు నామినేషన్లు వేశారు.జగిత్యాల పట్టణంలోని 22 వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా చిట్ల అంజన్న,చిట్ల లతలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు వెంటారాగా నామినేషన్లు దాఖలు చేశారు.జగిత్యాల మున్సిపల్ 48 వ వార్డు బిజెపి అభ్యర్థి గా కొండా అరుణ - లక్ష్మణ్ లు పెద్ద ఎత్తున వార్డ్ ప్రజలు వెంటారాగా నామినేషన్ దాఖలు చేశారు.అరుణ ఇంటి నుండి ర్యాలీ గా బయలుదేరి టవర్ సర్కిల్ మీదుగా తహసిల్ చౌరస్తా , ఓల్డ్ బస్టాండ్ నుండి నామినేషన్ కేంద్రమైన మెప్మా కార్యాలయంలో కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య నామినేషన్ పత్రాలు అధికారులకు అందజేశారు. 26 వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా సిరిపురం ఉష్శ్రీ జితేందర్,ఇంకా వివిధ వార్డుల నుండి జంగిలి ఓంకార్, బద్దం లత జగన్మోహన్ రెడ్డి, పద్మ, మున్నా, డబ్బు అఖిల రెడ్డి, పిప్పరి అనిత, బొల్లి శేఖర్,శివకేసరి బాబు, అల్లాల రమేష్ రావు, చెట్టే గంగాధర్, ధర్మేందర్, సమిండ్ల వాణి, కొక్కు గంగాధర్, తదితరులు నాయకులు, కార్యకర్తలు వెంటారాగా అభ్యర్థులు నామినేషన్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు అందజేశారు.

## ఎనిమిదో వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా
# ద్యావర శ్రీనివాస్ నామినేషన్



**చురకలు విలేఖరి,జగిత్యాల, జనవరి, 30 :** జగిత్యాల మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పట్టణంలోని ఎనిమిదో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ద్యావర శ్రీనివాస్ శుక్రవారం నామినేషన్ వేశారు. శ్రీనివాస్ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పార్టీ క్రియాశీల కార్యకర్తగా చేసిన పనికి గుర్తింపుగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి అండదండలతో పోటీకి సిద్ధమయ్యారు. అనేక సంవత్సరాలుగా వివిధ యూనియన్లు, ప్రజా సంఘాల నాయకునిగా ఉన్న శ్రీనివాస్ కరోనా, ఇతర అత్యవసర సమయంలో తాను చేసిన సేవా కార్యక్రమాలు, వార్డులో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు తనను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

## రాజారాంపల్లిలో సమ్మక్క-సారలమ్మ
# జాతరలో మంత్రి అడ్లూరి



**చురకలు విలేకరి, ఎండపల్లి, జనవరి 30 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లోని రాజారాంపల్లి గ్రామంలో నిర్వహించిన సమ్మక్క సారలమ్మ జాతరలో శుక్రవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. జాతరకు వచ్చిన మంత్రికి జాతర కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ సమ్మక్క సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎత్తు బంగారం సమర్పించారు.మంత్రి అడ్లూరి మాట్లాడుతూ రాజారాంపల్లి గ్రామ ఆలయ అభివృద్ధికి రూ.10 లక్షల నిధులు కేటాయిస్తానని జాతర కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టీ.శైలంధర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ సంగ రమేష్ యాదవ్, ఉపసర్పంచ్ మెరుగు జానీ, ఆలయ కమిటీ చైర్మన్ ఎలేటి శైలేంధర్ రెడ్డి, వైస్ చైర్మన్ మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం, వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక,కాంగ్రెస్ నాయ కులు,కార్యకర్తలు భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మొక్కలు తీర్చుకున్న ఉపసర్పంచ్ ప్రతాప్‌రావు



**చురకలు విలేకరి,వెల్గటూర్,జనవరి 30 :** వెల్గటూర్ మండల పరిధిలోని పెద్ద గుట్ట సమీపంలో గద్దెలపై కొలువైన సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను ఉప సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు గంధ్ర ప్రతాప్ రావు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవార్లకు మొక్కులు సమర్పించిన ప్రతాప్‌రావు,గ్రామ ప్రజలతో పాటు మండల ప్రజలందరు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్, రాజక్కపల్లి సర్పంచ్ దొరిశెట్టి మల్లేశం, మాజీ ఉప సర్పంచ్ లు గుండాటి సందీప్ రెడ్డి, ఎర్రోళ్ల సతీష్, కాంగ్రెస్ పార్టీ బి సి సెల్ మండల అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్, కస్తూరి మల్లేష్,జై శెట్టి రామకృష్ణ, మగ్గిడి సతీష్,మెరుగు ప్రవీణ్,పందిరి వెంకటేష్,సిద్ధు,శ్రీకాంత్,ఉత్సవ కమిటీ సభ్యులు దండుగుల రామయ్య,గంగ రాజు,వీరా,నానీ,హనుమాన్,గని యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ మండల స్థాయి పోటీలు



**చురకలు విలేకరి,వెల్గటూర్, జనవరి30 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ మండల స్థాయి ఆటల పోటీలు శుక్రవారం వెల్గటూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకట ప్రసాద్ మాట్లాడుతూ పిల్లల్లో ఆటల పట్ల ఆసక్తిని పెంపొందించడం తద్వారా ఆరోగ్య తెలంగాణను ఏర్పాటు, క్రీడా నైపుణ్యాలు గల క్రీడాకారులను వెలికి తీయడానికి ఈ పోటీలు తోడ్పడతాయని అన్నారు. మండల స్థాయిలో జరిగే సీఎం కప్ క్రీడా పోటీలకు వాలీబాల్, అథ్లెటిక్స్, కబడ్డీ ఖో-ఖో,యోగా,చెస్,ఫుట్ బాల్,కరాటే పోటీలను నిర్వహించారు.వివిధ క్రీడాంశాల్లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన క్రీడాకారులను అసెంబ్లీ స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సందయ్య,పీడీలు రాజ కుమార్,మహేష్, శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

# తాళ్లధర్మారంలో పిఏసిఎస్ గోదాం ప్రారంభం



**చురకలు విలేకరి,బీర్‌పూర్,జనవరి 30 :** బీర్పూర్ మండలంలోని తాళ్లధర్మారం గ్రామంలో శుక్రవారం ప్రాథమిక సహకార సంఘం గోదాంను మండల వ్యవసాయ అధికారి తిరుపతి, సితవో రాజేందర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ రైతులకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశ్యంతోనే తాళ్లధర్మారంలో గోదాంను ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చల్ల వినోద లక్ష్మణ్, చిత్రవేణిగూడెం సర్పంచ్ చిక్రం మారుతి, కమ్మునూరు సర్పంచ్ తోట శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ ఏనుగు జోగిరెడ్డి,నాయకులు మహిపాల్ రెడ్డి,రమేష్,మల్లేష్,సత్యంరెడ్డి, శ్రీనివాస్, శేఖర్,నర్సింగ్,జగదీష్,సత్యనారాయణ,నడిపిరాజం, రైతులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జాతిపిత వర్ధంతి

## -అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా మౌనం పాటించిన నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 30 :** జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు బొమ్మకంటి రవి గుప్తా ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.. అనంతరం అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా పాల్గొన్న అందరూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బందారపు బాల్ రెడ్డి, ఈవో ప్రవీణ్ కుమార్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు బొమ్మ కంటి రాజయ్య గుప్తా, బుస గంగాధర్ గుప్తా, చకినం మధు గుప్తా, గంప నాగేంద్రం గుప్తా,గంప అంజయ్య గుప్తా, బొమ్మ కంటి భాస్కర్ గుప్తా, రాజు గుప్తా బొమ్మకంటి అశోక్ గుప్తా, సీనియర్ జర్నలిస్టు బందారి బాల్ రెడ్డి, శ్యామంతుల అనిల్ కుమార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్,ప్రముఖ ఫోటోగ్రాఫర్ ముత్యాల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్, మెగి నర్సయ్య, గుర్రపు రాములు, నవాబు, వార్డు సభ్యులు శ్యామ మంజుల, అంతేర్పుల గోపాల్, చెన్నయ్య, దోనుకుల రామచంద్రం, మల్లారం మానస రాజేందర్ రెడ్డి, గరిపెల్లి అశోక్ గుప్తా తదితరులు పాల్గొని పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

**గ్రామపంచాయతీలో**

ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ బందారపు బాల్ రెడ్డి వార్డు సభ్యులు గ్రామ ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.



# కుష్టు వ్యాధి లక్షణాలు ఉంటే ఆస్పత్రిలో సంప్రదించాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 30 :**

గ్రామంలో ఎవరికైనా కుష్టు వ్యాధి లక్షణాలు ఉంటే డాక్టర్లను సంప్రదించాలని కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. కమాన్ పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కుష్టు వ్యాధి రహిత గ్రామంగా తీర్చిదిద్దెందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ తో పాటు ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్ వార్డు సభ్యులు సి హెచ్ ఓ శ్రీనివాస్ రెడ్డి ఏఎన్ఎం బాలభారతి చేశారు. అలాగే పెంచికల పేటలో జరిగిన కార్యక్రమంలోమన కుటుంబంలో లేదా పొరుగు వారిలో లేదా ఈ సమాజంలో ఎవరికైనా చర్మంపై స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉండి వాటికి తాకినప్పుడు లేదా దానిమీద నొప్పి కలిగినప్పుడు తెలియకపోతే వారిని సమీప ఆసుపత్రికి వెళ్లి డాక్టర్ ని సంప్రదించి వ్యాధి నిర్ధారణ చేసుకొని తగిన చికిత్స తీసుకొమ్మని సలహా ఇవ్వాలని ఏఎన్ఎం మేటిల్ల స్థానికులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంచికల్ పేట్ పంచాయతీ కార్యదర్శి ప్రవలిక, నాగారం కార్యదర్శి రాంమోహన్ నాయకులు పల్లె నారాయణ, కొండ వెంకటేష్, పొలావేన రాజు, సుధాకర్ గౌడ్ మరియు ఆశావర్కర్లు సుమలత, కల్యాణి కరొబార్ శంకర్ పాల్గొన్నారు.

# కుల వివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవు



## -తహసిల్దార్ వాసంతి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 30 :** గ్రామాల్లో కులవివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవు అని కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి హెచ్చరించారు. పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని శు క్రవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని తహసిల్దార్ వాసంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రెండు గ్లాసుల పద్ధతి దళితులకు ఆలయాల ప్రవేశం పై ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికి కూడా కొన్ని గ్రామాల్లో కులవ్యక్ష కనిపిస్తోందని అటువంటి వాటిని రూపుమాపాలని తాసిల్దార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు ఇరుగు రాళ్ల భాగ్యలక్ష్మి మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీ కేసులను నీరు కార్చకూడదని పేర్కొన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీ అబద్దాలు కేసులు పెట్టకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఏఎస్ ఐ బాలాజీ, కార్యదర్శి, ఉప సర్పంచ్ రఫీక్ సోహెల్, ఆర్ ఐ స్రవంతి,వార్డు సభ్యులు మెరుగు కుమార్ , పచ్చునూరి రాజ్ కుమార్ , తోటి రాజు తోపాటునాయకులు, ప్రజలు పాల్గొన్నారు

# అల్గునూర్‌లో ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జనవరి 30 :**

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 8వ డివిజన్ (అల్గునూర్)లో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోపు మల్లారెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అలుగునూర్‌లోని పాత శివాలయం ప్రాంతంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ అలుగునూరు గ్రామాన్ని ఇప్పటికే అభివృద్ధి పర్చామని, గోపు మల్లారెడ్డిని కార్పొరేటర్ గా గెలిపిస్తే మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. అభివృద్ధి కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమని,ఇందుకు ఈ గ్రామమే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. నిరంతరం గ్రామ అభివృద్ధి కోసం తపనపడే గోపు మల్లారెడ్డిని గెలిపిస్తే అభివృద్ధికి మరింత సహకరిస్తానని చెప్పారు. ఈ ప్రచారంలో పార్టీ అభ్యర్థి గోపు మల్లారెడ్డి,డివిజన్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేని రమేష్ యాదవ్,మాజీ కార్పొరేటర్ చల్లా రవీందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది లక్ష్మీనారాయణ రెడ్డి, కంది అశోక్ రెడ్డి,మామిడి నరేందర్ రెడ్డి,చిందం కిష్టయ్య,జాప ప్రశాంత్ రెడ్డి,జాప రాఘవరెడ్డి, రవీందర్ రెడ్డి,సింగం శ్రీనివాస్, కొమురయ్య,చిల్ల రాములు, అజహరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముని అడుగుజాడల్లో నడవాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 30 :** గాంధీజీ అడుగుజాడల్లో నడిచే బాధ్యత అందరిపై ఉందని కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంగడి బజార్లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కోసం శాంతియుతంగా పోరాడిన మహాత్ముడు గాంధీ మహాత్ముడు అని పేర్కొన్నారు. ఆయన పోరాటంతోనే స్వాతంత్రం వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్, మాజీ మండల పరిషత్ కో అప్సన్ సభ్యులు ఎమ్. డి ముస్తాక్, హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నారపల్లి సతీష్ గౌడ్, వార్డు సభ్యులు మేరుగు కుమార్, నాయకులు నగునూరి నర్సయ్య గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభం తొలగింపు





**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 30 :** కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలో నిరుపయోగంగా ఉన్న విద్యుత్ పోల్ను వార్డు గుంజపడుగు నవీన్ చొరవతో విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది తొలగించారు. రెండవ వార్డ్ పరిధిలో విద్యుత్ స్తంభం నిరుపయోగంగా ఉండడంతో వార్డులోని ప్రజలు రెండవ వార్డు సభ్యుడు గుంజపడుగు నవీన్‌కు తెలపడంతో అప్పటికప్పుడే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి రోడ్డుపై నిరుపయోగంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించారు. దీంతో స్థానిక వార్డు సభ్యులు నవీన్‌కు ఆ వార్డు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# వాడి కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో

## -మైనారిటీ నేత ఫయాజ్




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 30 :** ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని మైనార్టీ నాయకుడు ఫయాజ్ హెచ్చరించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ని ఉద్దేశించి చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను మైనారిటీ నేత ఫయాజ్ తీవ్రంగా ఖండించారు. విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించే అధికారులను రాజకీయాల్లోకి లాగడం మరియు వారిని వ్యక్తిగతంగా దూషించడం సరైన పద్ధతి కాదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ:"గౌస్ ఆలం ఒక సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. అటువంటి అధికారిపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మైనారిటీ వర్గాల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయి. చట్టాన్ని గౌరవించాల్సిన ఎమ్మెల్యేలే పోలీసులను బెదిరించడం, వారిని కించపరచడం ప్రజాస్వామ్యానికి చేటు కలిగిస్తుంది. అధికారులు ఏ పార్టీకో, ఏ వ్యక్తికో కొమ్ముకాయరు, వారు కేవలం రాజ్యాంగానికి లోబడి పనిచేస్తారు. కౌశిక్ రెడ్డి ఇప్పటికైనా తన భాషను మార్చుకోవాలి. ఒక అధికారి పట్ల అంత అసభ్యకరంగా మాట్లాడినందుకు ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలి."రాజకీయ ప్రయోజనాల కోసం అధికారుల ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తే మైనారిటీ వర్గాల తరపున పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని ఫయాజ్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఖబర్దార్ కౌశిక్ రెడ్డి.. నీకు తుర్కోడా అనే దమ్ము వచ్చిందా బిడ్డా..

**-నువ్వు ఎమ్మెల్యేవా..వీధి రౌడీవా..?**

**-బహిరంగ క్షమాపణ చెప్పకుంటే బట్టలు ఊడదీస్తాం**

**-నీకు.. నీగురువు కేసీఆర్ కు రాజకీయ పునర్జన్మను ఇచ్చింది ముస్లింలే**

**-ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించిన ఎంఐఎం నేత గులాం అహ్మద్ హుస్సేన్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 30 :** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంను ఉద్దేశించి బహిరంగంగా తుర్కోడని అసభ్య పదజాలంతో..వీధి రౌడీ మాదిరిగా కించపరిచే వ్యాఖ్యలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని, ఎమ్మెల్యే పదవి నుంచి తొలగించాలని, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వానికి, అసెంబ్లీ స్పీకర్ కు, ఒక ప్రకటనలో శుక్రవారం విజ్ఞప్తి చేశారు. ఖబర్దార్ కౌశిక్ రెడ్డి నీకు తురుకోడని దమ్ము ఎలా వచ్చిందని తక్షణమే బహిరంగ క్షమాపణలు చెప్పకుంటే నీ బట్టలూడదీస్తామని సిపిపై చేసిన వ్యాఖ్యలు గర్హనీయమని తీవ్రంగా ఖండించారు. కౌశిక్ రెడ్డిలో ఇన్నాళ్లు దాగి ఉన్న ఆర్ఎస్ఎస్ భావజాలం, ముస్లిం వ్యతిరేక ఆలోచన బయటపడిందన్నారు. కౌశిక్ రెడ్డి మదమెక్కినట్లు మాట్లాడితే ముస్లింలందరూ ఏకమై గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. నీకు, నీ రాజకీయ జన్మ ప్రసాదించిన కేసీఆర్ కు కేటీఆర్ కు, రాజకీయ పునర్జన్మను ఇచ్చింది ముస్లింలేనని గుర్తుపెట్టుకోవాలన్నారు. కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకొని ముస్లిం సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పకుంటే తెలంగాణలో కౌశిక్ రెడ్డిని తిరగనివ్వమని హెచ్చరించారు. నీ దాదాగిరి ఇంట్లో చూపెట్టుకోవాలి కానీ ముస్లింల మీద కాదని, వ్యక్తిగతంగా విమర్శలు చేసుకోవాలి గాని తురుకోవడానికి కించపరిస్తే నాలుక చీరేస్తామన్నారు. రాబోయే రోజుల్లో కౌశిక్ రెడ్డికి రాజకీయ సమాధి కట్టేందుకు ముస్లింలందరూ ఏకమై, బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసి, ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలని ముస్లిం సమాజానికి గులాం అహ్మద్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే హోదాలో కౌశిక్ రెడ్డి తురుకోడని వ్యాఖ్యలు చేయడం ఎమ్మెల్యే పదవికి కళంకం తెచ్చాడన్నారు. ఎవరి పై పడితే వారిపై నోటి దురుసు ప్రయోగిస్తే ఊరుకున్నారు.. కానీ ముస్లిం సమాజం కౌశిక్ రెడ్డిని ఉరికిచ్చి కొడుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధిగా ఉన్న కౌశిక్ రెడ్డి హుందాతనంగా మెలగాలి కానీ చిల్లర మాటలు మాట్లాడడం అవివేకానికి నిదర్శనం అన్నారు. తక్షణమే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# పలు మండలాల్లో పర్యటించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 30 :** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి ఎల్లారెడ్డిపేట మండలాల్లో వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత శుక్రవారం వీర్నపల్లి ఎల్లారెడ్డిపేట మండలాల్లో పర్యటించి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వసతులను గురించి తెలుసుకొని స్థానికంగా ప్రజలకు అన్ని రకాల మందులు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని వైద్య పరికరాలను ఎప్పటికప్పుడు సరి చూసుకుంటూ మారుమూల గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సదుపాయాలు అందించాలని తెలిపారు. ఎల్లారెడ్డిపేట ప్రాథమిక కేంద్ర భవనంలో రెండు మండలాల వైద్య సిబ్బందికి కలిపి గర్భిణీ సేవలు అసంక్రమిత వ్యాధుల గురించి రివ్యూ మీటింగ్ నిర్వహించారు రివ్యూ మీటింగ్ లో గర్జనపల్లి,వీర్నపల్లి, నారాయణపూర్, బొప్పాపూర్, గొల్లపల్లి తదితర సబ్ సెంటర్స్ లలో వైద్య సదుపాయాలు మెరుగుపరుచుకోవాలని నమోదు అయిన గర్భిణీ స్త్రీలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీ కొరకు ప్రోత్సహించాలని తెలిపారు. అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమం పూర్తి కొరకు ఇంకో నెల రోజులలోపు 30 సంవత్సరాలు పైబడిన వాళ్లందరూ తమ తమ ఆశ ఏఎన్ఎం కార్యకర్తలు సంప్రదించి వారికి అధిక రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, స్త్రీలకు రొమ్ము క్యాన్సర్ మరియు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ వంటి వ్యాధులకు ముందస్తు నిర్ధారణ పరీక్షలు చేసుకొని వ్యాధిని అరికట్టుకోవాలని ప్రజలందరికీ తెలియజేయాలని ఆశ ఏఎన్ఎం కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ వ్యాధులకు సంబంధించి అనుమానిత ప్రజలకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎల్లారెడ్డిపేట లేదా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సిరిసిల్ల నందు విచ్చేసి ఇంకా పై పరీక్షలు చేయించు కొని వ్యాధి నిర్ధారణ చేయించుకోవాలని తెలిపారు. ఒకవేళ వ్యాధి నిర్ధారణ అయితే ఆ వ్యాధికి తగ్గట్టుగా అందరూ కూడా ప్రభుత్వ ఆసుపత్రుల నందు లేదా గ్రామీణ ప్రజలకు సబ్ సెంటర్ ఆశ ఏఎన్ ఎం కార్యకర్తల ద్వారా ప్రతినెల ఉచితంగా అందుబాటులోకి ఉంటాయని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత గారితో పాటు జిల్లా డేటా మేనేజర్ ఈ కార్తీక్ గారు, మండల వైద్యాధికారి డాక్టర్ సరియా అంజుమ్ గారు డాక్టర్ బాలకిషన్ గారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

### సమ్మక్క-సారలమ్మ తల్లుల ఆశీస్సులతో

# ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**-నిలువెత్తు బంగారం సమర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) జనవరి 30 :** పెద్దపల్లి మండలం, హన్మంతునిపేట గ్రామాల్లో శుక్రవారం రోజున సమ్మక్క,సారలమ్మల జాతర మహోత్సవం సందర్భంగా గద్దెలపై కొలువు తీరిన వనదేవతలకు మొక్కలను చెల్లించుకున్న అనంతరం స్థానిక నాయకులతో పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం అక్కడే కొలువై ఉన్న గోవిందరాజు,పడిగిద్ద రాజును ఎమ్మెల్యే విజయరమణరావు దర్శించుకొని మొక్కలు చెల్లించుకున్నారు. ముందుగా పెద్దపల్లి మండలం,హన్మంతునిపేట గ్రామంలో అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..ఇచ్చిన హామీ మేరకు పెద్దపల్లి నియోజక వర్గంలోని నిరుకుల్లా, కొలనూరు మిరజాంపేట,హన్మంతునిపేట నారాయణపూర్,తరుకల మద్దికుంట, పెద్దరాతపల్లి, పలు గ్రామాల్లో సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నూతనంగా దాదాపు 8కోట్ల పై చిలుకు రూపాయల నిధులతో తారు రోడ్లు నిర్మాణం పూర్తి చేయడం జరిగింది అని అన్నారు. ఇచ్చిన మాట నెరవేర్చడమే తప్పా మాట తప్పేది లేదని స్పష్టం చేశారు. సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆయా గ్రామాలలో అధికారులు మరియు జాతర కమిటీ సభ్యులు మెరుగైన సౌకర్యాలు కల్పించారని అభినందించారు. అలాగే ఆ అమ్మవార్ల ఆశీస్సులతో పెద్దపల్లి నియోజకవర్గం ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పాడి పంటలతో రైతులందరూ ఆనందంగా ఉండాలని అమ్మవర్లను వేడుకోవడం జరిగిందాని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు మరియు ప్రజాప్రతినిధులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు యువకులు మరియు గ్రామస్తులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారమ్మను దర్శించుకున్న మైనార్టీలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 30 :** కమాన్‌పూర్ మండలంలోని గుండారం గ్రామంలోకొనసాగుతున్న సమ్మక్క సారక్క జాతరలో తల్లులను ముస్లింలు దర్శించుకున్నారు. గత రెండు రోజులుగా కొనసాగుతున్న ఈ జాతరలో వివిధ గ్రామాల నుండి భక్తులతో పాటు ముస్లింలు వచ్చి శ్రీ సమ్మక్క సారమ్మ తల్లుల వద్ద బెల్లం సమర్పించి టెంకాయ కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కుల మతాలకతీతంగా జరిగే ముస్లింలు కూడా దర్శించుకోవడం విశేషం.

## గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) జనవరి 30 :** గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని లోని ఆర్డిఓ కార్యాలయంలో 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి 2027 జూన్ 26 నుంచి 2027 జూలై 7 వరకు గోదావరి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా పుష్కరాలు జరుగుతాయని, దీనికి సంబంధించి మన జిల్లాలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు అవసరమైన ఘాట్ నిర్మాణం, రోడ్డు విస్తరణ, లైటింగ్, ఇతర ఏర్పాట్లు, ఆలయాల అభివృద్ధి కు ప్రతిపాదనలు తయారు చేసి వీలైనంత త్వరగా సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, ఈఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా శ్రీనివాస్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్‌ను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

**-మండలం నుండి ఉత్సహంగా పాల్గొన్న క్రీడాకారులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 30 :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కప్ ప్రారంభించగా ఈనెల 16 నుండి 25 వరకు గ్రామస్థాయిలో క్రీడలు నిర్వహించి ముగించారు. ఇవాళ మండల స్థాయిలో ఎంపీడీవో సత్తయ్య, ఎంఈఓ కృష్ణహరి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ క్రీడల్లో వివిధ గ్రామాల్లో నుండి క్రీడాకారులు సుమారు 200మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.కె సాబేరా బేగంగౌస్,సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి,మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెండే శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేపూరి రాజేశం గుప్తా,జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి సింగారం మల్లేశం బండారి బాల్ రెడ్డి,చెన్ని బాబు ,వార్డు సభ్యులు అంతేర్పుల గోపాల్,అంగూరి ప్రవీణ్,గుర్రపు రాములు,చందు, నవాబు తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి 8వ వార్డులో 'రెబల్' హోరు

**-సీపీఎం కోటకు బీటలు..**
**-స్వతంత్ర అభ్యర్థిగా "బందు సుజాత - క్రాంతి" నామినేషన్ ధాకలు..!**
**-సీపీఎం శూన్యతను భర్తీ చేసేందుకు .. ప్రజల సానుభూతితో ముందుకు..!**
**-భూపాలపల్లి సీపీఎంలో చీలిక అనివార్యమా..!?**



**చురకలు ప్రతినిధి,భూపాలపల్లి జనవరి 30 :** జయశంకర్ భూపాలపల్లి మున్సిపాలిటీ 8వ వార్డులో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి.ముఖ్యంగా సీపీఎం పార్టీలో కీలక కార్యకర్తగా ఉన్న బందు సుజాత - క్రాంతి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.ఇన్నాళ్లూ కేడర్ బలంపై ధీమాగా ఉన్న ప్రధాన పార్టీలకు,ముఖ్యంగా సీపీఎంకు ఊహించని షాక్ తగిలింది. సీపీఎం పార్టీలో అంకితభావంతో పనిచేస్తూ వస్తున్న బందు సుజాత-క్రాంతి ప్రజాభిప్రాయం మేరకు స్వతంత్ర అభ్యర్థిగా (సీపీఎం రెబల్) బరిలోకి దిగారు.శుక్రవారం ఆమె తన కుటుంబ సభ్యులు, సపోర్ట్ దారులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు.దీంతో భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల వేళ 8వ వార్డులో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.రాజకీయ సమీకరణలు కూడా మారే అవకాశం ఉన్నట్టు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ వార్డులో అభ్యర్థిని ఖరారు చేయడంలో సిపిఎం నాయకత్వం సరైన విధంగా స్పందించకపోవడం సిపిఎం పార్టీకి ఎంతోకొంత మెరుగైన సానుభూతి ఎక్కువగా ఉందని భావించే ఈ 8వ వార్డులో అధికారిక అభ్యర్థిని ప్రకటించ కపోవడం,అదే సమయంలో పార్టీ కోసం క్షేత్రస్థాయిలో ప్రజల పక్షాన అంకితభావంతో ఉంటు ముందుకు సాగుతున్న బందు సుజాత-క్రాంతి పార్టీ ఉనికిని కాపాడేందుకు, ప్రజా సమస్యలే అజెండాగా సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు.సీపీఎం పార్టీ టికెట్ కేటాయించకపోయినప్పటికీ,ప్రజల ఆకాంక్షల మేరకు బందు సుజాత-క్రాంతి స్వతంత్ర (సిపిఎం రెబల్) అభ్యర్థిగా ఎన్నికలబరిలో ఉండటం అనివార్యం అయినట్లు తెలుస్తోంది.

**సీపీఎం శూన్యతను భర్తీ చేసేందుకు .. ప్రజల సానుభూతితో ముందుకు..!**

8వ వార్డులో సిపిఎం పార్టీకి బలమైన సానుభూతి, ఆదరణ ఉన్నప్పటికీ, పార్టీ తరపున అధికారిక అభ్యర్థి లేకపోవడం కార్యకర్తలను అయోమయానికి గురిచేసింది. ఈ తరుణంలో సుజాత ముందుకు రావడం స్థానికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పలువురు భావిస్తున్నారు. సిపిఎం జెండాను ఈ వార్డులో గెలవనివ్వ కూడదనే కుట్రలను తిప్పికొట్టడమే తమ లక్ష్యం అని సుజాత - క్రాంతి ప్రకటిం చడం తమలోని దృఢ సంకల్పాన్ని రుజువు చేస్తున్నదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.నామినేషన్ అనంతరం బందు సుజాత-క్రాంతి మాట్లాడుతూ,వార్డులో సమస్యలు పరిష్కారం కాకపోవడం,పార్టీలు కేవలం ఓట్ల కోసమే ప్రజల వద్దకు రావడం తనను కలిచివేసిందని పేర్కొన్నారు. ప్రజల ఎజెండానే ముఖ్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.ప్రజలు, సానుభూతిపరులు,ప్రజాసంఘాలు, వామపక్ష పార్టీలు తమ పోటీని సానుకూలంగా పరిశీలించి మద్దతుగా నిలువాలని కోరారు.

**భూపాలపల్లి సీపీఎంలో చీలిక అనివార్యమా..!?**

8వ వార్డులో సీపీఎంకు బలమైన సానుభూతి ఉంది.అయితే,బందు సుజాత-క్రాంతి రెబల్ అభ్యర్థిగా రావడం ఆ పార్టీకి పట్టణంలో నష్టం చేకూర్చడం అనివార్యమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఆ పార్టీకి ఉన్న సంబంధాలు,8వ వార్డులో బందు సుజాత - క్రాంతిని అభ్యర్థినిగా ఫైనల్ చేయకుండా నిరాకరించిన సీపీఎంకు ఇతర వార్డుల్లోనూ ఓట్ల చీలికకు దారితీసే అవకాశం ఉంది. పొత్తుల నేపథ్యంలో సీపీఎం సరైన అవగాహణతో పొత్తులపై నిర్ణయం తీసుకోలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పొత్తుల్లో భాగంగా సీపీఎకు కేటాయించిన వార్డు అభ్యర్థి ఎంపికలో సరైన అభ్యర్థిని,సరైన వార్డును ఎంపిక చేసుకోవడంలో సీపీ ఎం రాంగ్ స్టెప్ వేసిందని స్థానికంగా రాజకీయ చర్చలు జోరుగా సాగుతున్నాయి.సాధారణంగా రెబల్ అభ్యర్థులు ఓట్లను చీలుస్తారనే పేరుంది, కానీ ఇక్కడ (8వ వార్డులో) సీన్ రివర్స్ అయ్యే అవకాశం లేకపోలేదని విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ వార్డులో సిపిఎం అభ్యర్థి లేని లోటును బందు సుజాత-క్రాంతి భర్తీ చేయడమే కాకుండా,పార్టీ పట్ల నిబద్ధత గల ఓటర్లను ఏకం చేస్తునున్నట్లు పలువురు భావిస్తున్నారు.ప్రధాన పార్టీల అభ్యర్థుల కంటే బందు సుజాత-క్రాంతి వార్డు సమస్యల పరిష్కారం కోసం అంకిత భావంతో పని చేస్తారనే సమాలోచనల్లో ప్రజలు ఆలోచన చేసే అవకాశం ఉన్నట్లు చర్చలు సాగుతున్నాయి.ఈ పరిణామాల నేపథ్యంలో భాపాలపల్లి సీపీఎంలో చీలిక అనివర్యమా...? అనేది వేచిచూడాల్సిన అంశం.

# పెన్షనర్ల గోడు కేంద్రం పట్టించు కోదా....?

**-తొమ్మిదేళ్లుగా ఆదాయపు పన్నులు మినహాయింపునకు పెన్షనర్ల ఆందోళనలు**
**-ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టనున్న కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2026-27**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 30 :** ఆదాయపు పన్ను చట్టం 1961 అనేది ఆరు దశబ్దాల క్రితం నాటిది కాగా 2026 ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో జరుగనున్న 2026-27 కు సంబంధించిన బడ్జెట్ సమావేశం లో కొత్త ఆదాయపు పన్నుబిల్లును కేంద్రం ప్రవేశ పెట్టనున్నట్లు ప్రకటిం చింది.ఈ నేపథ్యంలో కొత్త ఆదాయపు పన్ను చట్టంలో నైనా తమను కరుణించి ఆదాయపు పన్ను చట్టం నుంచి తమను మినహాయిస్తారా? అంటూ కేంద్ర, రాష్ట్ర పెన్షనర్లు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు.గత తొమ్మిది ఏళ్ళుగా రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో అన్ని జిల్లాలతో జగిత్యాల జిల్లాలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు హరిఅశోక్‌కుమార్ ఆధ్వర్యం లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గౌరవ భృతిగా ప్రతినెల ఇస్తున్న పెన్షన్ పై ఆదాయపు పన్ను మినహాయింపును కోరుతూ ప్రధాన మంత్రికి,కేంద్ర ఆర్థిక మంత్రికి పోస్టు కార్డులపై వినతులు పంపుతున్నారు.కలెక్టరెట్,ఆర్డీవో కార్యాల యాల ఎదుట ధర్నాలు చేస్తున్నారు. పెన్షనర్ల కేంద్ర జేఏసి చైర్మన్ గాజుల నర్సయ్య ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా నుంచి జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా పెన్ష నర్లు వ్యయ ప్రయాసలకు గురవ్వుతూ ఢిల్లీ వెళ్లి జంతర్ మంతర్ వద్ద ధర్నాలో పాల్గొంటూ కేంద్ర ఎంపీ లకు,మంత్రు లకు పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని,అలాగే లోకసభలో 2025-2026ఆర్థిక బిల్లులో ఆమోదించిన పెన్షన్ సవరణ బిల్లును ఉపసంహరిం చాలని,పాత పెన్షన్ పథకం పునరుద్ధ రించాలనే డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాలు అందజేస్తున్నారు.

**ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలి.**

**హరి అశోక్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్, జగిత్యాల జిల్లా......**

రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల



కు ప్రతి నెల ప్రభుత్వం ఇచ్చే గౌరవ భృతి పెన్షన్ పై ఆదాయపు పన్ను విధించడం సరికాదు. ఉద్యోగులకు సైతం ఆదాయపు పన్ను పరిమితి రూ. 30 లక్షలకు పెంచాలి.2026 ఫిబ్రవరి 1 న పార్లమెంట్ లో ప్రవేశ పెట్టె కేంద్ర బడ్జెట్ లో పెన్షనర్లకు ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలి.అలాగే పాత పెన్షన్ దార్లకు నష్టం చేసే 2025-2026 ఆర్థిక బిల్లు లో చేసిన పెన్షన్ సవరణలను ఉపసంహరించాలి. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం.

## మక్కాన్ సింగును అభినందించిన సీఈఓ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 30 :** రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ను సన్ షైన్ రియాల్టర్ సీఈవో మాధవి అభినందించారు. వరంగల్ నుండి మాధవి ప్రత్యేకంగా గోదావరిఖనిలోని శ్రీ సమ్మక్క సారలమ్మ లను దర్శించుకునేందుకు రాగా మక్కాన్సింగ్ ఆమెను శాలువాతో సత్కరించారు. అలాగే రామగుండం నియోజకవర్గంలో మక్కా సింగ్ చేస్తున్న అభివృద్ధికి ఆమె అభినందించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని మాధవి సూచించారు.

## నాలుగోసారి కౌన్సిలర్‌గా కేసిరెడ్డి లావణ్య నామినేషన్



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జనవరి 30 :** హుజురాబాద్ మునిసిపాలిటీలో 26వ వార్డులో మూడు సార్లు గెలిచి సేవలందించిన 26వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.మరోసారి గెలిచే అవకాశం ఉండడంతో పాటు రిజర్వేషన్ కూడా కలిసి రావడంతో ఆమె లంచనంగా నామినేషన్ వేశారు.అభిమానులు, ఓటర్లు ఆమె వెంట వచ్చారు. వార్డు కు చెందిన కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు షీలా రాజేంద్ర ప్రసాద్, ఆడెపు శ్రీనివాస్ ఆమెకు నామినేషన్లు మద్దతుగా బలపరిచారు.సీనియర్ ఇనుగాల గోవర్ధన్, రమేష్,మణి,సలీం,శ్రీనివాస్ రెడ్డి, పత్తి రాంరెడ్డి, లక్కి అశోక్,ఇల్లందుల సంజీవ్, రాపాక రాజమౌళి,ఇల్లందుల తిరుపతి, ధోని తదితరులు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎల్వీ ప్రసాద్ కంటి దవాఖానా వార్షికోత్సవంలో పాల్గొన్న నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 30 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఎల్వి ప్రసాద్ కంటి దవాఖాన మూడో వార్షికోత్సవంలో ప్రజాప్రతి నిధులు వివిధ పార్టీల నాయకులు నిర్వాహకులు శుక్రవారం పాల్గోన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్కె సాబేరాబేగం గౌస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వంగా గిరిధర్ రెడ్డి, బిజెపి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల సత్యంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్ రెడ్డి చందు గంట బుచ్చ గౌడ్ పందిర్ల శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాస్ సింగారం మల్లేశం ఎస్.కె నవాబ్ పాల్గొని కేక్ కట్ చేశారు.

## మారేడు ఆకుపై అమ్మ వార్లు



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 30 :** జగిత్యాలకు చెందిన చిత్రకారుడు కళాశ్రీ గుండేటి రాజు మారేడు ఆకుపై సమ్మక్క సారక్క ప్రతిమలను తన కుంచెతో చిత్రీకరించాడు.శుక్రవారం సమ్మక్క సారక్కలు గద్దెపై కొలువుదీరిన సందర్భంగా భక్తితో ఆకుపై గీసినట్లు పేర్కొన్నారు.దీనిని చూసిన పలువురు పట్టణ వాసులు అభినందనలు తెలిపారు.

# నామినేషన్లు సజావుగా సాగే విధంగా చూడాలి

**-ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలి**
**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్**



**చురకలు విలేకరి, రాయికల్, జనవరి 30 :** నామినేషన్లు సజావుగా సాగే విధంగా చూడాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అన్నారు. శుక్రవారం రాయికల్ మున్సిపాలిటీలో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసి నామినేషన్ ఫారాలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆయా వార్డులకు దాఖలైన నామినేషన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటిని, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించి వెంట వెంటనే రోజు వారీగా టీ పోల్ యాప్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించుటకు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ పరిశీలనలో రాయికల్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు, రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జగిత్యాల నుంచే బిజెపి విజయ శంఖారావం

**-బిఆర్ఎస్-కాంగ్రెస్ ఒక్కటే**
**-మార్పు కోసం బిజెపికి ఒక్క అవకాశం ఇవ్వండి**
**-ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైంది**
**-మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి సత్తా చాటుతుంది**
**-రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 30 :** ఉద్యమాల గడ్డ జగిత్యాల నుంచే బిజెపి విజయ శంఖారావం పూరిస్తుందని, బిఆర్ఎస్ కాంగ్రెస్లు ఒక్కటేనని, మార్పు కోసం బిజెపికి ఒక్క అవకాశం ఇవ్వాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందని, మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి సత్తా చాటుతుందని తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టౌన్హాల్లో ఏర్పాటు చేసిన బిజెపి విజయ శంఖారావం సభకు నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్తో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు జగిత్యాల నుంచే తొలి అడుగు పడిందని, రెండున్నర ఏళ్లు పూర్తయిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, బిఆర్ఎస్, కాంగ్రెస్లకు ప్రత్యామ్నాయం బిజెపి పార్టీనేనన్నారు. సీఎం రేవంత్రెడ్డి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో అవినీతికి పాల్పడిన వారిని జైలుకు పంపిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం కేసుల పేరుతో కాలం వెల్లదీస్తున్నారని, తెలంగాణను దోచుకున్న కేసిఆర్, కేటిఆర్, హరీష్ రావులను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. బిఆర్ఎస్-కాంగ్రెస్లు ప్రజలకు దగా చేయడంలో ఒక్కటేనని, ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ నైజమని, ఇన్నేళ్లుగా కాంగ్రెస్-బిఆర్ఎస్ కు అవకాశం ఇచ్చారు... ఒక్క సారి బిజెపికి అవకాశం ఇస్తే అవినీతి రహితపాలన అందిస్తామన్నారు. బిఆర్ఎస్ మునిగే పడవ అని, ప్రజలు బిఆర్ఎస్ ను నమ్మే స్థితిలో లేరని, కాంగ్రెస్ పార్టీ సైతం ప్రజలకు అమలుకు సాధ్యంకాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజాధనాన్ని దోచుకుంటుందన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక మున్సిపాలిటీలపై కాషాయ జెండా ఎగురవేస్తామని, జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, రాయికల్, కోరుట్ల, మెట్పల్లి, ధర్మపురి మున్సిపాలిటీల్లో బిజెపి సత్తా చాటుతుందన్నారు. అనంతరం నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ కాంగ్రెస్లు భాయ్ భాయ్ అని, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఏపార్టీలో ఉన్నారో ఆయనకే తెలియదని, ఫిబ్రవరి 4న జగిత్యాలకు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ ఏ పార్టీలో ఉన్నారో సమాధానం చెప్పాలని, సీఎం రేవంత్ రెడ్డి సరైన సమాధానం చెబితే తాము పోటీ నుండి తప్పుకుంటామన్నారు. బిజెపి కార్యకర్తలు ఐక్యంగా ఉంటూ బిజెపిని బలపరుస్తూ బిజెపి అభ్యర్థుల గెలుపుకు పని చేయాలన్నారు. సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి తన కార్యకర్తల కోసం గాంధీభవన్ కు వెళ్లి టిక్కెట్ల కోసం కొట్లాడుతున్నారని, ఆయన సిద్ధాంతం కోసం పని చేసే నాయకుడన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 8 మున్సిపాలిటీల్లో జగిత్యాలకు అత్యధికంగా రూ.63 కోట్ల నిధులు మంజూరు చేయించానని, త్వరలోనే ఆర్మూర్-మంచిర్యాల జాతీయ రహదారి పనులు ప్రారంభమవుతాయన్నారు. కేంద్రం నిధులు మంజూరు చేస్తుంటే కాంగ్రెస్-బిఆర్ఎస్ లు నిధులను దోచుకుంటున్నాయని, ప్రజలకు అవినీతి రహిత పాలన అందాలంటే బిజెపికి ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని అన్ని మున్సిపాలిటీల్లో కాషాయ జెండాను ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి వెంకటేష్ నేత, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి, జిల్లా బీజేపీ అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, జిల్లా మాజీ అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ రావు, నాయకులు కొండ అరుణ లక్ష్మణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 30 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్థంభంపల్లి గ్రామ సమీపంలోని గుట్టపై వెలిసిన స్వయంభూ శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారంఘనంగా ప్రారంభమయ్యాయి.దీనిలో భాగంగా స్వామివారి కళ్యాణం అంగరంగ వైభంగా ఆలయ అర్చకులు జరిపించారు. నూతంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు.స్వామి, అమ్మ వార్ల ఉత్సవ విగ్రహాలను పట్టువస్త్రాల తో అందంగా అలంకరించి అంగరంగ వైభావంగా , భక్తుల కోలాహలం మధ్య కళ్యాణ మహోత్సవం జరిపించారు. భక్తులు స్వామి వారి కళ్యాణం తిలకించి మొక్కులు తీర్చుకు న్నారు.అయిదు రోజుల పాటు నిర్వహించే స్వామి వారి జాతర ఉత్సవాలకు ఈయేడు భక్తుల సహకారంతో అభివృద్ధి పనులు ప్రత్యేకఏర్పాట్లు ఆలయకమిటీ, గ్రామస్థులు చేపట్టడం విశేషం. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ, అర్చకులు, పురప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో...
# "ఏసిబి" తనిఖీల్లో మతలబు ఏమిటో?




**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంపై వచ్చిన తీవ్రమైన అవినీతి అక్రమాల ఫిర్యాదులతో లో డిసెంబర్ 29 న అవినీతి అక్రమాల ఫిర్యాదులపై గత ఏడాది 29 న అంటే సుమారు నెల రోజుల క్రితం అవినీతి నిరోధక శాఖ (ఎసిబి)తనిఖీలు నిర్వహించింది.ఎసిబి అధికారులు తనిఖీలు నిర్వహించి పలు ఫైళ్లు, రికార్డులు పరిశీలించారు.అలాగే కొన్ని పత్రాలను తమవెంట తీసుకువెళ్లినట్లు తెలుస్తోంది.అయితే..వాటిపై ఇప్పటి వరకు ఎసిబి ఎలాంటి ప్రకటన చేయక పోవడంపై అనుమానాలు తలెత్తుతు న్నాయి.జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంపై తీవ్రమైన ఫిర్యాదులు న్నాయి.అభివృద్ధి పనుల్లో కమీషన్లు, ఫేక్ బిల్లులు, చేయని పనులకు బిల్లుల చెల్లింపు, నాణ్యత లేకుండా పనుల నిర్వహణ, ఉన్నతాధికారుల అనుమతి లేకుండా చెల్లింపులు వంటివి జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి.అలాగే ముఖ్యంగా హుజురాబాద్ నియోజకవర్గంలో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు చెల్లింపుల్లో తీవ్రమైన అవినీతి జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. వీటన్నింటిపై ఫిర్యాదులు వెల్లువెత్తగా..ఎసిబి రంగంలోకి దిగింది. కానీ ఎసిబి తనిఖీలు నిర్వహించి నప్పటికీ తదనంతర విచారణ తూతూ మంత్రంగా ముగించినట్లు జమ్మికుంటలో ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉంటె.. ఎసిబి అధికారులను కూడా "మేనేజ్" చేశారనే ప్రచారం కూడా ఉంది. వెంటనే ఈ విషయంలో ఎసిబి ఒక ప్రకటన చేయాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అవినీతి అక్రమాలు జమ్మికుంట మున్సిపాలిటీలో జరిగినప్పటికీ, సరైన అధరాలు ఉన్నప్పటికీ ఎసిబి ముందుకు వెళ్లకపోవడంపై ఆసక్తికర చర్చ స్థానికంగా జరుగుతోంది.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన
# "సింగాపురం వెంకన్న" బ్రహ్మోత్సవాలు



**-హాజరైన వొడితల కుటుంబ సభ్యులు**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జనవరి 30 :** హుజురాబాద్ మండలం సింగాపురం గ్రామంలోని శ్రీ పద్మ గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమ య్యాయి.వేద పండితుల మంత్రోచ్ఛా రణల మధ్య పుణ్యాహవచనము రక్షా బంధనము ఋత్విక్ వరణము, శాలా ప్రవేశము అగ్ని ప్రతిష్ట, చతుస్థానార్చన, హవనము నైవేద్యము కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మూలవిరాట్మూర్తులకు అలాగే ఉత్సవ విగ్రహాలకు అలంకర ణలు సుందరంగా చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయాన్ని అందంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. పనతుల మేఘరాజ్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు పనకంటి కిరణ్ శర్మ, కశ్యప్, పందిళ్ళ విజయేందర్ శర్మ, పందిళ్ళ చంద్రశేఖర శర్మ, ఆలయ అర్చకులు భరత్, చక్రపాణి, నవీన్ తదితరులు వేద పఠనం చేశారు. భక్తుల గోవింద నామ స్మరణ మధ్య స్వామి వారిని పూలతో అలంకరించిన రథంపై ఊరేగించారు. పూజా కార్యక్రమాలు భక్తులను కట్టిపడేసాయి. మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి లక్ష్మీకాంతరావు, మాజీ ఎమ్మెల్యే వి సతీష్ కుమార్, కుటుంబ సభ్యులు వి కిషన్ రావు, ప్రణవ్ తదితరులు మొదటి రోజు బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు.